



# చూచుట ద్వారా కాదు,
# విశ్వాసం ద్వారా నడక

**క్లారా మరియు ఆండ్రియా-రోమానియా**

క్లారా చురుకైన విద్యార్థిని. ఆమె ధైర్యముగా ఉండటమే కాక సృజనాత్మక ఆలోచనలు కూడా కలిగి ఉంటుంది. ఆమెకు కేవలం 11 సంవత్సరాల వయస్సు ఉన్నప్పటికీ, తాను చేయు ప్రార్థనలన్నీ నెరవేరతాయని ఆమె నమ్మకంగా చెబుతుంది.

ఆమె చదువుతున్న పాఠశాలలో, ఇంగ్లీష్ ను మాతృభాషగా మాట్లాడే టీచర్ అవసరం ఏర్పడింది. అయితే, వివిధ కారణాల వల్ల, టీచర్ ను ఏర్పాటు చేయకుండానే పాఠశాల విద్యా సంవత్సరం ప్రారంభమైంది. ఈ పరిస్థితి పరిష్కారమవుతుందన్న పూర్తి నమ్మకంతో క్లారా దాని గురించి ప్రార్థించడం ప్రారంభించింది. రోజులు గడుస్తున్నాయి, కానీ టీచర్ నియమించబడలేదు. ఆ ఉద్యోగములో చేరడానికి ఎవరికీ ఆసక్తి ఉన్నట్లు అనిపించలేదు, కానీ క్లారా నిరుత్సాహపడలేదు ఆమె దానిని గురించి ప్రార్థిస్తూనే ఉన్నది.

ప్రపంచానికి మరొక వైపునున్న ఆస్ట్రేలియాలో, ఆండ్రియా అనే యువతి క్యాంప్ మీటింగ్‌కు హాజరైంది. ఒక మిషనరీ కుటుంబం తమ అనుభవాలను పంచుకున్నప్పుడు, ఆమె ఎంతో స్ఫూర్తి పొందింది. ఆమె మనసులో ఒక ఆలోచన మెరిసింది, కానీ దాని గురించి నిర్ణయించుకోవడానికి అది సరియైన సమయంలా అనిపించలేదు. ఆండ్రియా ఇటీవలనే కొత్త ఉద్యోగంలో చేరింది,

మొట్టమొదటిసారిగా ఆమె స్వంతంగా జీవిస్తోంది. తన ఇంటి కొరకు తీసుకున్న రుణం చెల్లించవలసి ఉంది, మరియు ఒక వృత్తి శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించబోతోంది. స్పష్టంగా, తాను ఏదైనా నిర్ణయం తీసుకొనుటకు అది సరైన సమయం అని ఆమెకు అనిపించలేదు. అయినప్పటికీ, ఆమె "వివిడ్‌ఫెయిత్ "అనేఎడ్వెంటిస్ట్ ఆన్లైన్ ప్లాట్ఫారమ్ ఇన్‌స్టాగ్రామ్ పేజీని స్క్రోల్ చేస్తున్నప్పుడు, మిషన్ వారి అభ్యర్థనలను పిలుపులను చూచింది. వాటికి ఆండ్రియా "లైక్" చేసి, తన రోజువారీ జీవితంలోకి తిరిగి వెళ్లిపోయింది. కానీ ఆమె హృదయంలో ఒక విత్తనం నాటబడింది.

రొమేనియాలో, క్లారా ప్రార్థించడం మరియు విశ్వసించడం కొనసాగించింది.కొన్ని నెలల తర్వాత, ఆండ్రియా ఆస్ట్రేలియాలోని ఒక బీచ్‌లో విశ్రాంతి తీసుకుంటూ, ఇన్‌స్టాగ్రామ్‌లో స్క్రోల్ చేస్తుండగా, "వివిడ్‌ఫెయిత్" నుండి వచ్చిన ఒక పోస్ట్ ఆమెను దిగ్భ్రాంతికి గురిచేసింది–అది రొమేనియాలో, ప్రత్యేకంగా ఇంగ్లీషును మాతృభాషగా మాట్లాడేవారి కోసం ఉన్న ఒక మిషనరీ అవకాశానికి సంబంధించిన ప్రకటన. ఆ పిలుపు తన కోసమేనని ఆమెకు అనిపించింది. వెంటనే ఒక నిర్ణయం తీసుకోవాలనుకున్నది. " ఇది వింతగా ఉంది. అయితే అందుకు నేను సిద్ధంగా లేను. దానికి కావలసిన సామర్థ్యం గానీ, శిక్షణ గానీ నాకు లేవు" అని ఆమె తలంచినది.

ఆండ్రియా మరియు ఆమె కుటుంబం, దేవుని యొక్క ప్రత్యేకమైన నడుపుదల కొరకు రెండు వారాల పాటు ఉపవాసం ఉండి ప్రార్థించాలని నిర్ణయించుకున్నారు. ఇది, దేవుడు తనను రొమేనియాకు పిలుస్తున్నాడను ఆండ్రియా నమ్మకాన్ని మరింత బలపరిచింది.

ఆమె తన దరఖాస్తును సమర్పించింది.రెండు నెలలు గడిచాయి. " వివిడ్ ఫెయిత్ " వారి నుండి ఎటువంటి స్పందన రాలేదు. దరఖాస్తు చేయడం ద్వారా ఆమె తన వంతు బాధ్యతను నెరవేర్చింది, కానీ ఎవరూ ప్రత్యుత్తరం ఇవ్వలేదు. బహుశా, ఇది సరియైన సమయం కాదని దేవుడు చెబుతున్నాడేమోనని ఆండ్రియా భావించింది

ఆ తర్వాత, సెప్టెంబర్లో, ఆండ్రియా పంపిన దరఖాస్తుపై ఒక ఇ–మెయిల్ ప్రత్యుత్తరం అందింది.పాఠశాల నిర్వాహకులతో ఇంటర్వ్యూ తర్వాత, తెర వెనుక దేవుడు పనిచేస్తున్నాడని ఆండ్రియా గ్రహించగలిగింది. అంతా ఆయన అదుపులోనే ఉందని, తన జీవితం కోసం ఆయన ప్రణాళికను అనుసరించడమే ఉత్తమమని ఆమె విశ్వసించింది. అయినప్పటికీ, ఆమె తన కొత్త ఉద్యోగం, ఇంటి మీద ఉన్న అప్పు, రొమేనియాలో జీవన వ్యయం, మరియు తన చర్చి బాధ్యతల విషయంలో ఏమి చేయాలో తెలియకపోవడం వంటి అనేక విషయాలను గురించి ఆందోళన చెందుతూనే ఉంది.ఆ భారం ఆమెకు భరించరానిదిగా అనిపించింది.

కన్నీళ్లతో, ఇది నిజంగా దేవుని ప్రణాళికే అని నిరూపించడానికి ఒక

సూచన ఇవ్వమని ఆమె ఆయనను వేడుకుంది. సరిగ్గా అదే క్షణంలో, ఆమె ఇంతకు ముందెన్నడూ ఎరుగనట్టి ఒక అతీంద్రియమైన శాంతిని అనుభవించింది. ఆ క్షణంలో, ఆమె తన సందేహాలన్నింటినీ విడిచిపెట్టి, తన జీవితం పట్ల దేవుని చిత్తాన్ని అంగీకరించింది. ఒక నెల తర్వాత, ఆండ్రియా రొమేనియాలో అడుగుపెట్టింది, అక్కడ ఆమె ఇప్పుడు "నా జీవితంలో అత్యుత్తమ సమయం" అని వర్ణించే జీవితాన్ని ప్రారంభించింది.

దేవుడు మన ద్వారా కార్యాలు చేయాలని మనం కోరుకుంటే, మనం సుముఖంగా, విధేయతతో, మరియు ఆనందంగా ఉండాలని ఆమె తెలుసుకుంది. "దేవుడు మీకు ప్రతిఫలంగా అంతకంటే శ్రేష్ఠమైనదాన్ని ఇవ్వకుండా, మిమ్మల్ని ఏదైనా వదులుకోమని ఎప్పటికీ అడగడు" అని ఆమె తరచుగా అంటుంది.

ఇది క్లారా యొక్క ప్రార్థనకు లభించిన జవాబు–ఒక చిన్నారి యొక్క విశ్వాసం ప్రపంచవ్యాప్తంగా హృదయాలను సహితం కదిలించగలదని నిరూపించింది. దేవునిపై ఒక చిన్నారికి ఉన్న విశ్వాసాన్ని బలపరిచి, మీ వయస్సుతో సంబంధం లేకుండా ప్రార్థనలను దేవుడు నిజంగా వింటాడని ధృవీకరించే ఒక రుజువు.

అది ఆండ్రియాకు, మరియు మన జీవితాల కోసం ఎల్లప్పుడూ ఉత్తమమైనదాన్ని సిద్ధంగా ఉంచే దేవుణ్ణి అనుసరించడానికి చేసిన ఒక నిబద్ధత.

మనం ఆయన ప్రణాళికలను అనుసరించాలి,ఎందుకంటే, ఆండ్రియా చెప్పినట్లుగా, "మనకంటే దేవునికే బాగా తెలుసు."